# వచ్చే ఉగాది నాటికి రాష్ట్రంలో రాజకీయంగా పెను మార్పులు ?

రాష్ట్రీయ ప్రజా కాంగ్రెస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మేడా జోస్యం



**రాజమహేంద్రవరం, పెన్ పవర్, జనవరి 19:**ప్రజలు ఊహించని విధంగా వచ్చే ఉగాది నాటికి ఆంధ్ర రాష్ట్ర రాజకీయాల్లో పెను మార్పులు సంభవిస్తాయని రాష్ట్రీయ ప్రజా కాంగ్రెస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మేడా శ్రీనివాస్ జోస్యం చెప్పారు. 2026 – ఉగాది నాటికి ఆంధ్రప్రదేశ్ లో రాజకీయ వారసుడను ముఖ్యమంత్రిని చేసే విధంగా పాచికలు సిద్దం అవుతున్నా యన్నారు. అర్పిసి ప్రధాన కార్యాల యంలో జరిగిన పార్టి వారాంతపు సమావేశానికి అర్పిసి సీనియర్ సెక్యులర్ పెండ్యాల కామరాజు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా మేడా మాట్లాడుతూ, చంద్రబాబు కూటమితో మరో 15 ఏళ్లు స్నేహానికి తిరుగు లేదంటున్న జనసేన నాయకులు , ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ తో ఆంధ్ర రాష్ట్రానికి ఏమైనా ఉపయోగం వుందంటారా అని ఆయన ప్రశ్నించారు .

ధనమే అజెండాగా రాష్ట్ర రాజకీయాలు పెనవేసుకుపోతున్నాయనే సంకేతాలు ఆంధ్రులను భయాందోళనకు గురి చేస్తున్నాయన్నారు. ఆంధ్రప్రదేశ్ భవిష్యత్ , సంక్షేమం ప్రస్తుత పాలకులకు అక్కరలేకపోతుందన్నారు. రాష్ట్ర రాజకీయాలు ఆ రెండు పార్టీలు, కుటుంబాల మధ్యనే జరిగే విధంగా ప్రజలు చర్చించుకునే విధంగా కార్పొరేట్ ప్రచారాన్ని చొప్పిస్తున్నారని విమర్శించారు. అధికారంలో భాగస్వామ్యంగా కొనసాగుతున్న ఒక రాజకీయ పార్టి మౌనంగా ఉండటానికి , ఆ పార్టి అధినేతతో ఆర్థిక ఒప్పందం కుదిరిందని గుసగుసలు వినిపిస్తున్నా యని, ఆంధ్రుల భవిష్యత్ ఇరుక్కు పోయిందని ఆయన తీవ్ర ఆవేదన చెందారు. చంద్రబాబు కూటమి సర్కార్ కు మరో 15 ఏళ్లు తిరుగు లేదంటున్న పవన్ కళ్యాణ్ మాటల్లోని రహస్యంను ఆంధ్రులు గ్రహిస్తున్నారన్నారు. చంద్రబాబు కూటమి ప్రభుత్వం ఇప్పటి వరకు చేసిన అప్పులకు, చేసిన అభివృద్ధి , పనులపై శ్వేతపత్రం అధికారికంగా ప్రకటించగలదా ఆయన ప్రశ్నించారు. ఈ సమావేశంలో అర్పిసి సెక్యులర్స్ డి వి ఆర్ మూర్తి , సిమ్మా దుర్గారావు , వర్ధనపు శరత్ కుమార్ , గుడ్ల సాయి దుర్గా ప్రసాద్ , ఆకుల మణికాంత్ , వల్లి శ్రీనివాసరావు , బసా సోనియా , కందివలస రమణ , యర్రా బాల మురళి కృష్ణ , చల్లా సాంబశివరావు, మాసా అప్పాయమ్మ , కూరాకుల నాగమణి , అడపా శేషగిరి , చల్లా వంశీ తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

ఎటపాక సర్కిల్,ఇన్స్పెక్టర్,ఎం.కన్నప్పరాజు




**వి.ఆర్.పురం పెన్.పవర్.జనవరి.19:**రాష్ట్రంలో రోజు రోజుకు పెరిగి పోతున్న సైబర్ నేరాల పట్ల మండలప్రజలు యువత అప్రమత్తంగా ఉండాలని,సెల్ ఫోన్,ద్వారా అపరిచిత వ్యక్తులకు సమాచారం ఇవ్వద్దని ఫోన్,లోవచ్చినటువంటి వెబ్,లింక్,లను క్లిక్ చేయవద్దని ఆన్ లైన్ గేమ్,లకు బెట్టింగ్,లకు దూరంగా ఉండాలని మోసగాళ్ల బారిన పడకుండా ఆధార్ బ్యాంక్ ఎకౌంట్ వివరాల విషయంలో జాగ్రత్తగా ఉండాలని వివరించారు. తక్కువ పెట్టుబడి ఎక్కువ లాభం ఆశ చూపే వారి వివరా లను పోలీసులకు తెలియజేయాలని,ఎటపాక సర్కిల్ ఇ న్స్పెక్టర్,కన్నప్పరాజు మండల ప్రజలనుకోరారు.ఈకార్య క్రమంలోవి.ఆర్.పురం ఇన్చార్జి ఎస్.ఐ.రామకృష్ణ,పోలీసు సిబ్బంది.మండలప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# నారాయణపురం వెంకటేశ్వర స్వామి ఆలయంలో ఘనంగా బ్రహ్మోత్సవాల ఆరంభం



**పెన్ పవర్, ఉంగుటూరు । జనవరి 19:**నారాయణపురం గ్రామంలో జాతీయ రహదారి పక్కన వేంచేసి ఉన్న భూసమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయంలో త్రయోదశి వార్షికోత్సవ బ్రహ్మోత్సవాలు సోమవారం భక్తిశ్రద్ధలతో ఘనంగా ప్రారంభమయ్యాయి.

ఈనెల 19వ తేదీ నుంచి 25వ తేదీ వరకు ఆలయంలో బ్రహ్మోత్సవాలు నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ తెలిపింది. తొలి రోజైన సోమవారం శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వారి బ్రహ్మోత్సవ పూజలు, సంకల్పం, విఘ్నేశ్వర పుణ్యాహవాసం, అభిషేక మహోత్సవం శాస్త్రోక్తంగా నిర్వహించారు.

మంగళవారం జరగనున్న స్వామివారి కల్యాణోత్సవానికి భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారి అనుగ్రహం పొందాలని ఆలయ కమిటీ సభ్యులు విజ్ఞప్తి చేశారు.

# ఏలూరు నియోజవర్గంలో అభివృద్ధి,సంక్షేమ కార్యక్రమాలు సమర్ధవంతంగా అమలు చేస్తున్నాం

-ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి



**ఏలూరు జనవరి 19 పెన్ పవర్:** ఒకపక్క అభివృద్ధి, మరోపక్క సంక్షేమ కార్యక్రమాలను సమర్ధవంతంగా అమలు చేస్తున్నామని తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులు, ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి పేర్కొన్నారు. ఇదేలక్ష్యంతో ప్రజాసమస్యల పరిష్కారంపై కూడా ప్రత్యేక దృష్టిసారించినట్లు ఆయన స్పష్టం చేశారు. ఏలూరులోని తన క్యాంపు కార్యాలయంలో సోమవారం ప్రజలకు అందుబాటులో ఉన్న ఆయన తనను కలిసేందుకు విచ్చేసిన వారి నుండి వినతులు స్వీకరించారు. వారి సమస్యలను క్షుణ్ణంగా తెలుసుకున్నారు. అనంతరం ఆయా సమస్యల పరిష్కారానికి సత్వర చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ఇదేసమయంలో ఒక విభిన్న ప్రతిభావంతునికి ట్రైసైకిల్‌ను ఎమ్మెల్యే చంటి అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్నివర్గాల ప్రజలకు మేలు చేయాలనే సదాలోచనతోనే ముందుకెళ్తున్నట్లు స్పష్టం చేశారు. ఈక్రమంలో ప్రజలందరి సమస్యలను దశలవారీగా పరిష్కరిస్తూ వస్తున్నానన్న ఆయన, రానున్న రోజుల్లో మరిన్ని ప్రజాసమస్యలకు చెల్లుచీటి ఇవ్వనున్నట్లు వెల్లడించారు. కార్యక్రమంలో రాష్ట్ర మాలల ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ దాసరి ఆంజనేయులు, టిడిపి నగర అధ్యక్షులు చోడే వెంకటరత్నం, టిడిపి జిల్లా మీడియా కో – ఆర్డినేటర్ చల్లా వెంకట సత్యవరప్రసాదరావు, పార్టీ నాయకులు బెల్లపుకొండ కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

02
ఇప్పుడు పెన్ పవర్ దిన పత్రికలో
శుభాకాంక్షలు యాడ్స్
కేవలం
యాడ్ 300/-
'పోస్టుకార్డు సైజు '
'పో. 12 సెం.మీ, వె.16 సెం.మీ'
'మరిన్ని వివరాలకు సంప్రదించండి '
93948 55244
షరతులు వర్తిస్తాయి

# ఫిర్యాదుల సత్వర పరిష్కారానికి 1100 సేవల వేదిక




## ప్రజలకు మరింత చేరువైన పోలీస్ వ్యవస్థ : జిల్లా పోలీసు అధికారి అద్నాన్ నయీం అస్మి

**భీమవరం, పెన్ పవర్ । జనవరి 19 :**పశ్చిమ గోదావరి జిల్లాలో శాంతి భద్రతల పరిరక్షణతో పాటు ప్రజలకు మరింత జవాబుదారీతనంతో కూడిన, పారదర్శకమైన మరియు వేగవంతమైన పోలీసు సేవలు అందించడమే లక్ష్యంగా జిల్లా పోలీసు యంత్రాంగం పనిచేస్తోందని జిల్లా పోలీసు అధికారి అద్నాన్ నయీం అస్మి తెలిపారు.

ఈ మేరకు సోమవారం భీమవరం వన్‌టౌన్ పోలీస్ స్టేషన్‌లో ప్రజా ఫిర్యాదుల సత్వర పరిష్కారానికి ఏర్పాటు చేసిన 1100 సేవల వేదికకు సంబంధించిన సమాచార పుస్తకాన్ని ఆయన ఆవిష్కరించారు.

ఇంటినుంచే ఫిర్యాదు నమోదు అవకాశం

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం పోలీస్ స్టేషన్ల చుట్టూ తిరగాల్సిన అవసరం లేకుండా, నేరుగా 1100 నంబర్‌కు ఫోన్ చేసి తమ ఫిర్యాదులను నమోదు చేయవచ్చన్నారు. ఈ వేదిక ప్రజల సమస్యలను సులభంగా స్వీకరించి, వాటిపై తక్షణ చర్యలు చేపట్టేందుకు సమర్థవంతమైన మార్గంగా ఉపయోగపడుతుందన్నారు.

నిర్ణీత గడువులో పరిష్కారం

1100 నంబర్ ద్వారా వచ్చిన ప్రతి ఫిర్యాదును అత్యంత బాధ్యతతో పరిశీలించి, క్షేత్రస్థాయిలో విచారణ జరిపి, నిర్ణీత కాలవ్యవధిలో బాధితులకు న్యాయం చేకూర్చే విధంగా చర్యలు తీసుకుంటామని జిల్లా పోలీసు అధికారి స్పష్టం చేశారు. ఫిర్యాదుల పరిష్కార ప్రక్రియపై ఉన్నత స్థాయి పర్యవేక్షణ ఉంటుందన్నారు.

పోలీస్‌ప్రజల మధ్య నమ్మకం పెంపుదలే లక్ష్యం

ప్రజలు పోలీస్ స్టేషన్లకు రావడంలో ఎదుర్కొనే సంకోచాలు, ఇబ్బందులను తొలగించి, పోలీస్‌ప్రజల మధ్య పరస్పర నమ్మకం, స్నేహబంధాన్ని మరింత బలోపేతం చేయడమే ఈ వ్యవస్థ ప్రధాన ఉద్దేశ్యమని తెలిపారు.

జిల్లా ప్రజలందరూ ఈ సేవను విస్తృతంగా వినియోగించుకొని తమ సమస్యల పరిష్కారానికి ముందుకు రావాలని, శాంతి భద్రతల పరిరక్షణలో పోలీసులకు సహకరించాలని ఆయన పిలుపునిచ్చారు.

కార్యక్రమంలో పాల్గొన్న అధికారులు

ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు పోలీసు అధికారి (పరిపాలన) వి. భీమారావు, భీమవరం ఉపవిభాగ పోలీసు అధికారి రఘువీర్ విష్ణు, జిల్లా ప్రత్యేక విభాగ ఇన్‌స్పెక్టర్ కె.వి.వి.ఎన్. సత్యనారాయణ, నేర పరిశోధన విభాగ ఇన్‌స్పెక్టర్ దేశంశెట్టి వెంకటేశ్వరరావు, వన్‌టౌన్ ఇన్‌స్పెక్టర్ ఎం. నాగరాజు తదితర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# నేటి విద్యార్థుల్లో ఆధ్యాత్మిక జ్ఞానం అవసరం అప్పసాని సాయి లక్ష్మి



**పెన్ పవర్, ఉంగుటూరు । జనవరి 19**నేటి విద్యార్థుల్లో ఆధ్యాత్మిక జ్ఞానం ఎంతో అవసరమని అప్పసాని సాయి లక్ష్మి అన్నారు. నారాయణపురం శ్రీ అరవింద శతజయంతి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో "వ్యక్తిత్వ వికాసంలో ఆధ్యాత్మిక జ్ఞానం" అనే అంశంపై నిర్వహించిన కార్యక్రమంలో ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఆమె భగవద్గీత, వేదాల విజ్ఞానం ద్వారా విద్యార్థులకు జీవన విలువలను వివరించారు. జీవితంలో ఇవ్వడం ద్వారా పొందగలమని, మనిషి ఈ భూమిపై ఒంటరివాడు కాదని, ఐకమత్యంతోనే సర్వసాధ్యం అవుతుందని చెప్పారు. విద్యార్థులు ఎక్కుపెట్టిన బాణంలాంటి వారని, లక్ష్యాలను స్పష్టంగా నిర్దేశించుకుంటే ఉన్నత స్థితిని సాధించగలరని తెలిపారు. ఐకమత్యం ద్వారా జీవన ఆనందాన్ని పొందవచ్చని ఉదాహరణలతో వివరించారు.

సభకు అధ్యక్షత వహించిన కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె. వసుధ మాట్లాడుతూ పుస్తక జ్ఞానంకంటే అనుభవ జ్ఞానం గొప్పదని అన్నారు. అనుభవం ద్వారా జ్ఞానం పొందిన వ్యక్తుల నుంచి విషయాలు తెలుసుకోవడం ఎంతో సంతోషకరమని పేర్కొన్నారు.

గౌరవ అతిథిగా పాల్గొన్న కళాశాల సీపిడిసి సభ్యులు, ఉషోదయ పబ్లిక్ స్కూల్ కరస్పాండెంట్ బుల్లి అబ్బాయి మాట్లాడుతూ విద్యార్థులు మార్కుల కోసమే కాకుండా మార్పు కోసం చదవాలని సూచించారు. 140 కోట్ల జనాభా ఉన్న భారతదేశం వస్తు ఉత్పత్తిలో ఇంకా వెనుకబడి ఉందని, లెర్నింగ్ బై డూయింగ్ విధానంలో నైపుణ్యాలు సంపాదించుకొని ఉద్యోగ అవకాశాలను సృష్టించుకోవాలని తెలిపారు.

కళాశాల పూర్వ విద్యార్థిని, నారాయణపురం గ్రామ పూర్వ సర్పంచ్ అక్కిన నాగమణి మాట్లాడుతూ ఈ కళాశాలలో చదవడం తమ జీవితాల్లో అభివృద్ధికి దోహదపడిందని, విద్యార్థులు ఆసక్తితో చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు డాక్టర్ కొండా రవి, శ్రీమతి నిర్మల జ్యోతి, రెడ్డయ్య, డాక్టర్ బాబురావు, డాక్టర్ వెంకటేశ్వర రెడ్డి తదితరులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# సీఎం సహాయనిధి పేదలకు వరం



**సీతానగరం, పెన్ పవర్, జనవరి 19:**సీఎం సహాయనిధి పేదలకు ఓ వరం లాంటిదని తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు మరియు రాజానగరం నియోజకవర్గ ఇన్చార్జ్ రుడా చైర్మన్ బొడ్డు వెంకటరమణ చౌదరి అన్నారు. సీతానగరం మండలంలోని సోమవారం నాడు సింగవరం చిన కొండెపూడి రఘుదేవపురం బొబ్బిలంక కాటవరం వెదుళ్ళపల్లి తదితర గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు సీఎంఆర్ ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పేద మధ్య తరగతి ప్రజల ఆర్థిక అవసరాలకు సీఎం సహాయనిధి వరంలా మారిదన్నారు. చాలామంది వైద్య ఖర్చులు భరించలేక అనారోగ్యంతో బాధపడుతున్నారని పేర్కొన్నారు. అలాంటివారు సీఎంఆర్ ఎఫ్ పథకం కింద దరఖాస్తు చేసుకుంటే వారికి ఆర్థిక సాయం మంజూరు అవుతుందని తెలిపారు. కూటమి ప్రభుత్వంలో ప్రజలకు ఏ కష్టం రాకుండా సీఎం చంద్రబాబు నాయుడు అన్ని విధాల చర్యలు తీసుకుంటున్నారని అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరు సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సంగన చిన పోసియ్య, సొసైటీ అధ్యక్షులు కాండ్రు శేఖర్, మద్దిపాటి సుజీరాజు, మళ్లీ బాబు, సోషల్ మీడియా కన్వీనర్ పుక్కల శ్రీనివాస్ , గంటా రామకృష్ణ, తదితర కూటమి నాయకులు పాల్గొన్నారు.


# సకాలంలో వైద్య సహాయం అందిస్తాం:ఎమ్మెల్యే బొలిశెట్టి





**తాడేపల్లిగూడెం, పెన్ పవర్.జనవరి 19.**ఆరోగ్య సమస్యలతో బాధపడే ప్రతి ఒక్కరికి సకాలంలో వైద్య సహాయం అందించటమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని శాసనసభ్యులు, రాష్ట్ర ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాస్ అన్నారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సోమవారం ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ చేశారు.44 మంది లబ్ధిదారులకు రూ. 21,92,999 విలువైన చెక్కులు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వైద్య సహాయం విషయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కి అందరూ రుణపడి ఉండాలని అన్నారు. గత ప్రభుత్వంలో కనీసం ఆరు నెలలు, సంవత్సరాలుగా వేచి ఉండవలసి వచ్చేదని అన్నారు.కూటమి ప్రభుత్వం ప్రజల ఆరోగ్యం విషయంలో ప్రధమ ప్రాధాన్యం ఇచ్చిందని, ముఖ్యమంత్రి సహాయనిధి సొమ్ము నెల రోజుల లోపే అందే విధంగా కృషి చేస్తున్నామని అన్నారు. గత ప్రభుత్వం దోపిడీ చేయడం తప్ప ప్రజలకు మేలు చేయాలని ఆలోచన చేయలేదని విమర్శించారు. ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ వైద్య సహాయం లో ఎలాంటి ఆలస్యం లేకుండా చర్యలు చేపట్టామన్నారు. ఉపముఖ్యమంత్రి పవన్ పవన్ కళ్యాణ్ గతంలో ఏ నాయకుడు చేయని విధంగా మారుమూల ప్రాంతాల్లో కొండ ప్రాంతాల్లో సైతం పర్యటించి అక్కడి ప్రజల బాగోగులు తెలుసుకుని, మౌలిక సౌకర్యాలు కల్పిస్తున్నారని అన్నారు. తాడేపల్లిగూడెం నియోజకవర్గం లో రోడ్లు, డ్రైన్లు పూర్తిస్థాయిలో నిర్మించి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చర్యలు చేపడతామని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి కన్వీనర్ ఈత కొట తాతాజీ, వర్తనపల్లి కాశి, పుల్ల బాబి, అడప ప్రసాద్, చపల రమేష్, కలపత్తి వెంకట్రావు, పట్నాల రాంపండు, మద్దిపాటి ధర్మేంద్ర, జనసేన, టిడిపి,బిజెపి, కూటమి నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

# రెడ్డి కమ్యూనిటీ డెవలప్మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో వేమన జయంతి.



**తాడేపల్లిగూడెం, పెన్ పవర్ జనవరి 19.**రెడ్డి కమ్యూనిటీ డెవలప్మెంట్ సొసైటీ పశ్చిమగోదావరి పెంటపాడు మండలం పెంటపాడు కాలేజీ సెంటర్ నందు సోమవారం వేమన జయంతి చాలా అంగరంగ వైభవముగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైనటువంటి హనుమంత రెడ్డి, నల్లమిల్లి విజయానంద రెడ్డి , శ్రీమతి పోతంశెట్టి లక్ష్మి, కర్రీ శ్రీనివాస్ రెడ్డి గారు, కొవ్వూరు విజయభాస్కర్ రెడ్డి , పడాల మురళీమోహన్ రెడ్డి , కర్రి పృధ్వి కుమార్ రెడ్డి, నల్లమిల్లి సత్యనారాయణ రెడ్డి, సత్య రామకృష్ణారెడ్డి, గుడిమెట్ల వేణుగోపాల్ రెడ్డి, కర్రి దుర్గాప్రసాద్ రెడ్డి , మేడపాటి వినయ్ రెడ్డి గారు, వెలగల నిరంజన్ రెడ్డి , కర్రి హైమావతి , సింగారెడ్డి లక్ష్మణ్ రెడ్డి, వెలగల లింగారెడ్డి, ద్వారంపూడి విజయ రెడ్డి, కర్రి సురేష్ రెడ్డి,మరియు కాలేజీ సెంటర లో ప్రజలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

